# Visit of Foreign Secretary of the UK to India (March 31, 2022)

March 28, 2022

# యూకే విదేశాంగ మంత్రి భారత పర్యటన (మార్చి 31, 2022)

మార్చి 28, 2022

1. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) విదేశాంగ, కామన్వెల్త్ మరియు అభివృద్ధి వ్యవహారాలు అలాగే మహిళా మరియు సమానత్వ శాఖ మంత్రి, ఎంపీ రైట్ హానరబుల్ ఎలిజబెత్ ట్రస్ 2022 మార్చి 31న భారత్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు.

2. ద్వైపాక్షిక, పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై Ms. ట్రస్, విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్‌తో ద్వైపాక్షిక సంప్రదింపులు జరుపుతారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్స్ మరియు యూకే పాలసీ ఎక్స్ఛేంజ్ కలిసి నిర్వహిస్తున్న, ఇరు దేశాల మధ్య ట్రాక్ 1.5 డైలాగ్ అయిన భారత్-యూకే స్ట్రాటజిక్ ఫోరమ్ ప్రారంభ ఎడిషన్‌లో కూడా ఆమె పాల్గొంటారు.

3. 2021 మే 4న ఇరు దేశాల ప్రధాన మంత్రుల మధ్య జరిగిన భారత్-యూకే వర్చువల్ సదస్సు సందర్భంగా భారత్-యూకే సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోబడ్డాయి. వర్చువల్ సదస్సు జరిగిన నాటి నుండి యూకే విదేశాంగ మంత్రికి ఇది రెండవ భారత పర్యటన అలాగే వర్చువల్ సదస్సు సందర్భంగా ప్రారంభించిన 2030 రోడ్‌మ్యాప్ విషయంలో పురోగతిని అంచనా వేయడానికి ఆమె తాజా పర్యటన ఒక అవకాశాన్ని అందించనుంది. వాణిజ్యం మరియు పెట్టుబడులు, సైన్స్, టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్, రక్షణ మరియు భద్రత, వాతావరణ సహకారం, విద్య మరియు డిజిటల్ కమ్యూనికేషన్స్ వంటి వివిధ రంగాల వ్యాప్తంగా మన భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి కూడా ఈ పర్యటన వీలు కల్పించనుంది.

**న్యూఢిల్లీ**
**మార్చి 28, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.